# Condolence Meeting on the demise of Bharat Ratna Shri Pranab Mukherjee Former President of India

**తేది:01.09.2020**

ద్రావిడ విశ్వవిద్యాలయంలో భారతదేశ మాజీ రాష్ట్రపతి, భారతరత్న ప్రణబ్ ముఖర్జీ సోమవారం సాయంత్రం మరణించడంతో మంగళవారం ఉదయం సంతాపసభను నిర్వహించారు. వర్సిటీ ప్రాంగణంలో ఇన్‌చార్జ్ వైస్-ఛాన్సలర్ ఆచార్య టి.అనురాధ, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.సుశీలలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ వీసీ ఆచార్య టి.అనురాధ గారు మాట్లాడుతూ... ప్రణబ్ ముఖర్జీ గారు 1969లో రాజకీయాల్లోకి ప్రవేశించి మొట్టమొదటి సారిగా రాజ్యసభకు కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికయ్యారని తెలిపారు. దాదాపు 50 ఏళ్ళపాటు రాజకీయాల్లో ఉండి భారత రాష్ట్రపతిగా సేవలు అందించారన్నారు. శ్రీమతి ఇందిరాగాంధీ మంత్రివర్గంలో అతిపిన్న వయస్సులో ఆర్థికశాఖా మంత్రిగా ప్రణబ్‌ముఖర్జీ గారు సేవలు అందించారని తెలిపారు. ఆయన మృతి దేశానికే తీరనిలోటని అన్నారు.

వర్సిటీ ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.సుశీల గారు మాట్లాడుతూ... ప్రణబ్‌ముఖర్జీ గారు భారతదేశ రక్షణశాఖా మంత్రిగా, విదేశీ వ్యవహారాల మంత్రిగా మరియు అత్యుత్తమ పార్లమెంటేరియన్‌గా, ప్లానింగ్ కమీషన్ డిప్యూటీ ఛైర్మన్ ఇలా ఏ పదవిలో పనిచేసినా ఆ పదవికి వన్నె తెచ్చారని అన్నారు.

అనంతరం ప్రణబ్‌ముఖర్జీ గారి ఆత్మకు శాంతిచేకూరాలని రెండు నిముషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సంతాపసభలో వర్సిటీ డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య శ్రీనివాస్‌కుమార్, పీఠాధిపతులు, శాఖాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.






THIRUVALLUVAR BHAVAN


THIRUVALLUVAR BHAVAN

